# మృత్యులోయ

—వి. వి. రమణమూర్తి



బ్రేకు పడలేదు.

ఎత్తైయిన కొండలు.

కొండల మధ్య వంకర టింకరల నున్నని తారు రోడ్డు.

ఒక పక్క లోయ. సుందరమైన లోయ.

అగాధంలో లోయ.

అడవుల మధ్య, సెలయేళ్ల మధ్య లోయ.

ప్రకృతి ఒడిలోని లోయ.

అందుకే సుందరమైన లోయ.

పరవశించిన ప్రయాణికులు ప్రకృతిని చూస్తున్నారు.

బస్సులో ప్రయాణికులు, బ్రేకు పడ లేదని తెలియని ప్రయాణికులు ప్రకృతి సౌందర్యా న్నాస్వాదిస్తున్నారు.

బ్రేకు పడలేదని తెలిసిన డ్రైవరుకు చెమటలు పట్టాయి. నలభై అయిదు ప్రాణా లతని చేతిలో ఉన్నాయి.

ఘాటు రోడ్డు దిగిపోతూంది — మూడు వేల అడుగుల నుండి రెండు వేలు, రెండు వేల నుండి వెయ్యి.

అడ్డూ ఆటంకమూ లేని బస్సు దూసుకు పోతూంది ముందుకు.

డ్రైవరు చేతిలోని స్టీరింగు తిరుగు తూంది యాంత్రికంగా.

కొండలను, అడవులను, సెలయేళ్లను, లోయలను చూస్తున్నారు ప్రయా ణికులు.

రహస్యం ఎలాగో బయట పడింది.

ఎవరో ముందు సీట్లో వ్యక్తి మెల్లిగా అన్నాడు — బ్రేకు పడు తున్నట్లు లేదని. ఆ వార్త వెనక సీటుకు చేరే సరికి చిలవలు పలవలు తగుల్చు కుంది. బ్రేకు ఫెయిలయిందని అందరికి స్పష్టంగా తెలిసింది.

గొల్లు మన్నారు.

ఏకగ్రీవంగా, మూక ఉమ్మడిగా తర తమ భేదాలను మరిచి అందరు ఒక్క సారిగా గొల్లుమన్నారు.

వివిధ ప్రాంతాలవారు, వివిధ రాష్ట్రాల వారు, వివిధ భాషల వారు ఆ బస్సులో ఉన్నారు. వారందరికి ఆ క్షణంలో ప్రాణ భయం. హతాశులైన ప్రయాణికు లందరి కంఠాల నుండి వెలు వడిన ఆర్తనాదం మాత్రం ప్రాంతాలను, భాషల భేదాన్ని విస్మరించింది. ఆవేదన, భయంతో కూడిన ఆర్తనాద మది.

దానిని ఒక భాషలోనికి గాని, ఒక ప్రాంతం వారు వాడే పదజాలముల లోనికి గాని తర్జుమా చేయ నవసరం లేదు. హఠా త్తుగా చావు ఎదురుగా స్పష్టంగా కనిపి స్తున్న ఏ వ్యక్తి నోటంటయినా వచ్చేది ఒకటే మాట, ఒకటే భాష.

రోడ్డు పక్క పబ్లిక్ వర్క్సు శాఖ వారి రాళ్లు ఎత్తును చూపిస్తున్నాయి. ఇంకా వెయ్యి అడుగులు దిగాలి.

కుడిచేతి పక్క అగాధం.

అది కొన్ని సెకండ్లకు ముందు ఆ ప్రయాణికులకు అందాల లోయ. కాని, ఆ క్షణంలో మృత్యుకూపం. వెయ్యి అడుగుల లోతునుండి మృత్యువు రెండు

67

# మార్గదర్శులు



## బ్రాజిల్ చేరిన మొదటి యూరపియన్





బ్రాజిల్ చేరుకొన్న మొదటి యూరపియన్ అమెరిగో వెస్పూసి. అతడు ఇటాలియన్ వ్యాపారస్థుడు. 45 సంవత్సరాల వయసు కలవాడు. పరిశోధకుడు. స్పెయిన్‌లోని సెవిల్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకొన్నాడు. అక్కడ ఉండగానే క్రిస్టొఫర్ కొలంబస్ నౌకాయానానికి సరుకులు సరఫరా చేశాడు.

స్పెయిన్ పనుపున 1499 లో దక్షిణ అమెరికా ఖండం ఉత్తర సముద్రతీర ప్రాంతాన్ని, దక్షిణాన బ్రాజిల్ లోని అమెజాన్ నదీముఖం వరకు పరిశోధించిన నాలుగు నౌకలలో వెస్పూసి 'నావిగేటర్' గా ఉన్నాడు. అప్పట్లో చాలామంది వలెనే అతడుకూడా ఆసియా ఖండం అంచును పరిశోధిస్తున్నట్లుగా భ్రమపడ్డాడు.

వెస్పూసి పరిశోధనకుగాను మరొక నౌకాయానం తల పెట్టాడు. స్పెయిన్ సహాయం చేయడానికి నిరాకరించింది. అందుచేత వెస్పూసి పోర్చుగల్ సేవలో చేరాడు. 1501 లో మరల బ్రాజిల్ తీరం— ఇంకా దక్షిణంగా— చేరాడు. అక్కడినుంచి దక్షిణ దిశగా నౌకాయానం సాగించి అర్జెంటీనా, యూరగ్వేల మధ్యనున్న రియో డా లా ప్లాటా కనుగొన్నాడు.

తాను కనుగొన్నది ఆసియా ఖండంలో భాగం కాదని, సమగ్రమైన నూతన ఖండమని వెస్పూసి త్వరలోనే గుర్తించాడు. 1507 లో జర్మన్ నైసర్గిక శాస్త్రవేత్త మార్టిన్ వాల్డ్‌సీమ్యూలర్ ఆ ఖండాన్ని అతడి పేరిట అమెరికా అని పిలవాలని ప్రతిపాదించాడు.



© First Features

చేతులతోను వారి నాహ్వానిస్తున్నట్టుంది. భయభ్రాంతులగు ప్రయాణికులు కళ్ళు మూసుకున్నారు.

అందం, భయం — రెండిటికీ భేదం ఏమాత్రం? పరిస్థితిని బట్టి, తన మానసిక స్థితిని బట్టి మనిషి తనకు తానుగా ఇచ్చుకునే అడుగు సంజాయిషీ.

మృత్యువు వారి నాహ్వానిస్తోంది. తొంగి చూస్తోంది.

మృత్యు ముఖంలోని ప్రయాణికులు, ఆఖరి క్షణాలు దగ్గర పడ్డాయని స్పష్టంగా తెలిసిన ప్రయాణికులు.

అప్పుడే మనిషికి పశ్చాత్తాపం కలుగుతుంది.

చావనేది లేదని నిశ్చయంగా తెలిసిన మానవుడు అలవాటుగా, గాలివాటుగా, నిర్విరామంగా పాపాలు చేస్తూనేఉంటాడు. పశ్చాత్తాపానికి అవసరమూ ఉండదు, ఆస్కారమూ లేదు.

అందుకేనేమో ప్రతి వ్యక్తికి ఆఖరి క్షణాలనే వాటిని ప్రకృతి ఏర్పరిచింది. అవి వారికి నిశ్చయంగా దగ్గరయాయి.

మొదటి వరస ఎడమ పక్క సీటులోని సేఠ్ టికమ్‌చందుకు పాత జీవితంపై అమాంతంగా రోత పుట్టుకొచ్చింది. బియ్యంలో ఇసుక, కిరసనాయిలులో నీళ్ళ, నెయ్యిలో డాల్డా, నల్లబజారు, దొంగ వ్యాపారం ... చేసిన పాపాలన్నీ ఒక్కొక్కటే గుర్తుకొచ్చాయి. పశ్చాత్తాప పడ్డాడు. 'ఎందరి ఉసురు తగిలిందో! ఛా! వెధవ బ్రతుకు బ్రతికాను!' అనుకున్నాడు.

అతని పక్కనే కూర్చున్నాడు షెరి లీను బట్టల ఘరానా పెద మనిషి. వృత్తికి జేబుదొంగ. ఆ కళను లలిత కళగా మార్చి అందులో పరిపూర్ణత సంపాదించి ఘనంగా బ్రతుకుతున్నాడు. అతని దృష్టంతా అంతవరకు సేఠ్‌జీ చేతిలోని బ్రీఫ్‌కేసు పైనే ఉంది. మృత్యువాసన్న మయిందని తెలిసిన క్షణంలో దృష్టి బ్రీఫ్ కేసుపైనుండి గత జీవితం వైపు మళ్ళింది.

'ఎందరి ఉసురు తగిలిందో! ఛా! వెధవ బ్రతుకు బ్రతికాను!' అనుకున్నాడతడు కూడా.

మూడవ వరసలో స్త్రీలకోసం ప్రత్యేకించబడిన సీట్లో కూర్చున్న యువతీ లలామకు కూడా అలాంటి ఆలోచనే వచ్చింది ... 'తలుచుకుంటే సిగ్గేస్తుంది. ఎన్నెన్ని మాటల న్నాను! పాపం! ఆయన మాత్రం ఎక్కడినుండి తెస్తారని? చిన్న, చితక కోరిక కూడా కాదు. పక్కింటి పిన్ని గారు చేయించుకున్న లాంటిదే రాళ్ళ నెక్లేసు కావాలన్నాను. అందుకోసం ఆయనను వేధించుకు తిన్నాను. కాల్చుకు తిన్నాను. చివరకు పోట్లాడి పుట్టింటికి ప్రయాణం కట్టిన తనకు తగిన శిక్షే పడుతూంది. ఛీ! వెధవ బ్రతుకు!' అనుకుంది ఆవిడ కూడా.

ఆఖరి వరసలో ముగ్గురు. పెళ్ళిచూపుల తతంగం పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న పెళ్ళికొడుకు, అతని తలిదండ్రులు. ముగ్గురికి ఒకటే ఆలోచన. అమ్మాయి నచ్చింది. నచ్చనిది కట్నం మాత్రమే. పదివేలకు పైసా తగ్గమన్నారు. పెళ్ళికుమార్తె తండ్రి కాళ్ళా వేళ్ళా పడ్డాడు. ఎనిమిది వేల వరకు ఎలాగో తంటాలు పడి ఇవ్వడానికి ప్రయత్నిస్తానన్నాడు. బేరం తెగలేదు. దేశం గొడ్డుపోలేదు. మగాడికి పెళ్ళిళ్ళ మార్కెట్టు పసందుగా ఉంది. ఆడవాళ్ళు ఎంత పురోగమిస్తే, మగాడి గిరాకీ అంత పెరుగుతున్న రోజు లివి. పద, మరొక సంబంధం చూసుకుందామని దులుపుకు వచ్చేశారు.

అంగడిలో సరుకును వాణ్యం చేసి నచ్చక వదిలివేసినట్లు, బేరం తెగక విడచిపెట్టిన సంబంధాలన్నీ వారి కళ్ళ ముందు మెదిలాయి.

'ఎందరిని బాధ పెట్టామో! ఎందరి

కన్యల ఉసురో! ఛా! వెధవ బ్రతుకు!' అనుకున్నారు వారు కూడా.

పాప పుణ్యాల భేదం తెలియని పసి వారికి తప్ప, ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రతి పెద్ద, చిన్న మనిషికి ఇటువంటి స్వగతాలే ఉన్నాయి. ఎవరి పాత జీవితం మీద వారికి రోత పుట్టు కొచ్చింది. ఎవరి పాపాలను, తప్పులను వారు సింహావలోకనం చేసుకొని, 'ఛా! వెధవ జీవితం' అని ఒకసారనుకొని, పశ్చాత్తాపపడి, ఆ ఒక్క పశ్చాత్తాపంతో స్వర్గంలో సీట్లను రిజర్వు చేసుకుందా మని తహతహ పడుతున్నారు — ఈ కర్మ భూమిలో పుట్టి పెరిగిన వ్యక్తులు.

ఏదో విధంగా బస్సును ఎడమ పక్క నున్న కొండ అంచుకు అనువైన స్థలంలో గుద్దించి దానిని ఆపుదామని డ్రైవర్ తంటాలు పడుతున్నాడు.

అదే వార్తను కండక్టర్ ప్రయాణీకుల కందించాడు.

వరదలో కొట్టుకుపోయే వాడికి గడ్డి పోచ దొరికింది.

చిన్న ఆశ చిగురించింది. కాని, అంతలోనే మళ్ళా భయం.

ఎడమ పక్క సీట్లలోని వారు కుడి పక్క సీట్లలోని వారిని చూసి అసూయ పడ్డారు. ఎడమ పక్క సీట్లలో కిటికీ దగ్గరే కావాలని పట్టుపట్టి సీటు నెంచుకున్న వారు తమ పక్క నున్న వారిని చూసి అసూయ పడ్డారు.

ఎడమ పక్క సీటు.

కిటికీ దగ్గర సీటు.

ఎడమ వైపు కొండ.

బస్సు అటువైపే గుద్దుకొంటుంది. త నొక్కడే చస్తాడు కాబోలు. ఎడమ పక్క సీటులో కిటికీ దగ్గర కూర్చున్న తనొక్కడే చస్తాడు కాబోలు. తనొక్కడే చచ్చి మిగిలిన వా రంతా బ్రతుకుతారు కాబోలు.

అదీ ప్రతివాడి బాధ.

నలుగురు తనతో కలిసి చస్తే తనకు ఫరవాలేదు. కాని, మిగిలిన వా రంతా బ్రతికి తనొక్కడే చావడం ఏ వ్యక్తికి కూడా ఇష్టం ఉండదు.

మొదటి వరసలో ఎడమ పక్క సీట్లో కిటికీకి దగ్గరగా కూర్చున్న సేఠ్ టికమ్ చంద్‌కు కూడా అదే బాధ. కొండకు బస్సు గుద్దుకునే సమయంలో ముందుగా తనే ఎగిరిపోతాడు.

ఎడమ పక్క సీట్లలోని వా రందరు ఒక్కసారిగా కుడిపక్కకు జరగడం మొదలుపెట్టారు.

ప్రాణాలపై తీపి.

గాభరా.

గందరగోళం.

పాదాలపై పాదాలు.

మనిషిమీద మనిషి.

తోడ తొక్కిడి.

తిట్లు, శాపనార్థాలు.

కండక్టర్ పరిస్థితిని చూశాడు. తొక్కుకుని చచ్చేటట్లున్నా రనుకున్నాడు. సర్ది కూర్చోబెట్టాడు.

అయిష్టంగానే భయం భయంగా ఎడమ పక్క సీట్లలో కూర్చున్నారు.

బస్సు ముందుకు పోతూనే ఉంది. బ్రేకు పడలేదు.

ఇన్‌కమ్‌టాక్సు, సేల్స్ టాక్సులను బొత్తిగా కట్టేంచిన సేఠ్ టికమ్‌చంద్ ఋర తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించింది.

సీటు మార్చాలి. ఎలాగ? ఈ క్షణంలో ఎవ డొప్పుకుంటాడు? ముప్పై వేల రూపాయలున్న బ్రీఫ్ కేసు. ఈ డబ్బిస్తే పక్కనున్న వ్యక్తి ఒప్పుకుంటాడేమో?

కాస్త పక్కకు జరిగాడు. పెరిలిన్ దుస్తుల చెవిలో గుసగుసలాడాడు. రెండవ వ్యక్తి ఒప్పుకోలేదు. తల అడ్డంగా తిప్పాడు. కాని, సేఠ్‌గారు విడిచిపెట్ట లేదు.

చివరకు బ్రీఫ్‌కేసు చేతులు మారింది.

ఇద్దరూ సీట్లు మార్చుకున్నారు.

అంతా క్షణాల్లో జరిగిపోయింది.

ఒక ప్రాణం విలువ ముప్పై వేల రూపాయలు. ఆ డబ్బు ఇచ్చి ఒకరు ప్రాణాన్ని రక్షించుకుందా మనుకుంటే, దానిని పుచ్చుకుని మరొకరు ప్రాణాన్ని ఇవ్వడానికి సిద్ధపడ్డారు.

హాహాకారాల మధ్య బస్సు కొండకు గుద్దుకొంది.

అంతే. అదే ఆఖరి క్షణం.

• • •

భయం భయంగా, బలవంతంగా మూసుకున్న కళ్ళు తెరుచుకున్నాయి.

'బ్రతికే ఉన్నాను.' ఎవరి మట్టుకు వారు అనుకున్నారు.

ముందుగా తనకు తాను. 'అమ్మయ్య! బ్రతికాను.'

తరవాత నా భార్య సంగతి. 'బ్రతికే ఉంది.'

ఆ తరవాత నా పిల్లలో? 'ఓ. కే.'

*ఇది ఎవరి మట్టుకు వారు నిర్ణయిం*చుకున్న ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ.

బస్సు కొండ అంచులో యుద్ధం చేసి ఓడినట్లు ఆగింది.

కండక్టర్ లెక్క చూశాడు. ఎవరికీ ప్రమాదం జరగలేదు, బస్సుకు తప్ప.

బిలబిలమని బస్సు దిగారు. భగవంతునికి ధన్యవాదాలు చెప్పుకున్నారు కొందరు. డ్రైవరు నభినందించారు మరి కొందరు.

కుడిపక్క లోయను చూశారు. ఇప్పు డది అగాధం కాని, మృత్యుకూపం కాని కాదు. భయంకరమైన లోయలాగ కనపడడం లేదు. అది మళ్ళీ అందాల లోయగానే కనుపించింది.

చచ్చి బ్రతికిన మనుషులకు ప్రకృతి సర్వాంగ సుందరంగా ఉంది.

డ్రైవర్ బీడీ ముట్టించాడు.

కండక్టర్ సిగరెట్టు వెలిగించాడు.

కొత్త జీవితం పొసుకున్న మనుషులకు పాత పశ్చాత్తాపం పటాపంచలయింది.




తమకు తెలిసిన ప్రపంచం. తాము తిరిగిన ప్రపంచం. దానిలో పడిన వెంటనే ఎవరి గమ్యస్థానాలు, సమస్యలు వారికి జ్ఞాపకం వచ్చాయి.

'అయ్యో! ఫ్లాస్కు పగిలిందండీ. ఈ అడివిలో చంటాడికి పా లెక్కడ దొరుకుతాయి?' అని సమస్యను భర్తమీద పడవేసి చేతులు దులుపుకుం దొక తల్లి.

'డ్రైవర్! నేను విజయనగరంలో మెయిల్ కేచ్ చెయ్యాలి. ఈ బస్సు కదలదు. ఎలాగ ???' ప్రశ్నించా డొక ఆసామీ.

తలవెంట్రుకవాసిలో తప్పిపోయిన ప్రమాదం. పోయిన ప్రాణాలు తిరిగి వచ్చిన మనుషులు. అది వా రందరికీ పునర్జన్మ. కాని, ఆ ఆనందాన్ని రెండు చేతులా జారుకోలేని మ్వైరి మనుషులు.

బస్సు కదలదని ఇప్పటి బాధ.

'నాసి వెధవ సంబంధం. పోతే పోనీ! ఎంతటి ప్రమాదం జరిగింది! మా అదృష్టం బాగుండి బ్రతికాము. ఆ మహాతల్లి మొహం చూస్తేనే ఇంతయింది గదా, అదే గుమ్మంలో అడుగు పెడితే ఇంకా ఎంతవుతుందో? ఇవి సీసుగ ... చచ్చు పదివేలు ఈ రోజుల్లో ఏమూలాల? మా వాడు ఎమ్. ఏ. పా సయాడు. ముష్టి సంబంధం. ఎనిమిదివే లిస్తారట. దీని తాతలాంటిది మరొకటి వస్తుంది.' ఆఖరి వరసలోని మగ గిత్తను కన్న జంట ఆలోచిస్తోంది.

'ఎవరికోసం కొంటారు రాళ్ళ నెక్లేసు? ఒక ముద్దూ లేదు, ముచ్చటా లేదు. ఈ పెళ్ళి చేసి మా వాళ్ళు నా గొంతుక కోశారు. రాళ్ళ నెక్లేను చేయించి అతను వచ్చి అడిగే వరకు ఇంటికి తిరిగి వెళ్ళనుగాక వెళ్ళను' అనుకొంది మొగుడిపై అలిగి పుట్టింటికి ప్రయాణం కట్టిన మూడవ వరసలోని ఆధునిక పుణ్యస్త్రీ.

'ముప్పైవే లున్నాయట దీనిలో. లేచిన వేళా విశేషం. ఏమాత్రం కష్టం లేకుండా ఇంత డబ్బు ఒక్కసారిగా వచ్చింది. ఒక్కసారి తెరిచి చూస్తే బాగుంటుంది' అనుకున్నాడు జేబుదొంగ.

బ్రీఫ్ కేసును తెరవడం మొదలు పెట్టాడు.

'దేఖియే సాబ్! వో బ్రీఫ్‌కేస్ మేరా హై, కృపా కర్కే మేరా బ్రీఫ్‌కేస్ ముఝే దీజియే.'

మామూలుగానే అడిగాడు సేఠ్ టికమ్‌చంద్. ఆ అడిగిన తీరులో సంకోచం కాని, ఆత్రత కాని లేదు.

బ్రీఫ్‌కేస్ కోసం సేఠ్‌జీ చెయ్యి జాపాడు. ★